Regd. NH.No L. 18.

50th Year of Publication ఏడ్రిపతి 50 పైసలు స్వర్ణోత్సవ సంవత్సరం

శుక్రవారం 20-6-1980

శ్రీ వెంకటేశ్వర
ఫోటో స్టైట్
కాపీయింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టైట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు,
మార్కుల జాబితాలు, టైపు చెయ్యబడు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 25

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్‌వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017
రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు.
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాతిని బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# ముఖ్యమంత్రి చెన్నారెడ్డికి స్థానచలనం లేనట్లేనా?



రాష్ట్రంలో ప్రస్తుతం వున్న రాజకీయ వార్త ఒక్కటే-డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతారా లేదా అనేదే! ఈ వివాదానికి ఏనాటికీ అంతం అంటూవున్నట్లు లేదు.

దీనికి అసమ్మతీయులనో, లేదా చెన్నారెడ్డి వ్యతిరేకులనో నిందించి లాభంలేదు. ఈ సమస్యను పెంచి పోషిస్తున్నది, ఈ వదంతులను సదా పచ్చగా పెడుతున్నది కాంగ్రెస్ అగ్రనాయకత్వమే. చెన్నారెడ్డి వ్యతిరేకులు వ్యాపింపజేస్తున్న ఈ వదంతులు నిజంకాకుంటే, వాటిని ఒక్కసారి ఖండిస్తే, ఇక అవి పుట్టుకుపోయేవా? వుండరుగదా! అగ్రనాయకులు ఆపని చేయలేనందువల్లనే ఆవదంతులు ఎప్పుడూ సజీవంగానే వుంటున్నాయి. ఖండించనందువల్ల అగ్రనాయకత్వం ఒకమతం చెన్నారెడ్డిగారిని తొలగించి, మరొకరిని నాయకుడుగా ప్రతిష్ఠించడమూ ఆదీకవపడరు. ఈ సందిగ్ధంవల్ల రాష్ట్రంలో ఒక అస్థిర వాతావరణం అలముకొన్నది.

అసమ్మతీయులు చెన్నారెడ్డిని గద్దె దింపడానికి కంకణబద్ధులై వున్నారు. అసమ్మతీయులంటే నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బి.టి.ఎల్.ఎన్. చౌదరి వంటి ప్రేళ్ళమీద లెక్కించదగినవారేకాదు; బర్తరఫ్ ద్వారా అవమానితులైన మాజీ మంత్రులు, చెన్నారెడ్డి కొనసాగితే తమకు అవకాశం లేదనుకునే మంత్రిత్వ కోర్కెలున్నవారు, స్థానిక రాజకీయాలతో మంత్రులకారణంగా విముఖులైనవారు. వీరందరూ అసమ్మతీయులక్రింద పరిగణించవచ్చు. కాని వీరిలో బహిరంగంగా చెన్నారెడ్డిని వ్యతిరేకిస్తున్నది నిత్యం పత్రికాప్రకటనలలో కనపడే ఆ నలుగురైదుగురే; వీరివెనుక దాక్కొనరావు, ఆయన అర్ధబలము చూటాయి. వీళ్ళు చెన్నారెడ్డి దిగిపోయేదాకా ఆయుధాలు దించము అనే నినాదంగా వ్యవహరిస్తున్నారు.

అసమ్మతీయులు రోజూ ఒక [illegible] ఆరోపణతో ఒక్కొక్క పత్రికాప్రకటన చేస్తున్నారు; తరచు ఢిల్లీ పోతున్నారు; కేంద్ర ప్రభుత్వానికి అధికారికంగా అవినీతి ఆరోపణ పత్రాలు కూడా దాఖలు

—కొరవ 7వ పేజీలో

సింహపురి ప్రజలకు శుభవార్త

23-6-80 తేది
గొప్ప ప్రారంభం

నెల్లూరు పట్టణంలో విమల్ మిల్లువారి ఏకైక ఆథరైజ్డు షోరూం

VIMAL®
A RELIANCE PRODUCT

విమల్ శిల్క్ హౌస్
కాపువీధి - నెల్లూరు

విమల్ వారి సూటింగులు, షర్టింగులు, చీరెలు, డ్రెస్ మెటీరియల్స్,
మిల్లు ధరలకే లభించే ఏకైక షోరూం.

విమల్ వస్త్రములు కొనండి! బహుమతులు పొందండి!

విమల్ ప్రారంభోత్సవ శుభసందర్భంగా మిల్లువారు ప్రవేశపెట్టిన బహుమతులు
రు 250/- బిల్లుకు మనీపర్సు, రు 500/- బిల్లుకు హ్యాండ్ బ్యాగ్, రు 1000/- బిల్లుకు ఎయిర్ బ్యాగ్
కొనిన వెంటనే బహూకరించబడును.

గమనిక : విమల్ మిల్లువారు పై నిర్ణయించిన బహుమతులు పరిమితం, త్వరపడండి.

# గ్లామర్ పాత్రలను 'ఛీఛీ' అంటున్న సుజాత!

'గోరింటాకు' చిత్రంలోని శ న వ ట వతో తెలుగుప్రేక్షకుల ఆదరాభిమానాల్ని ఎక్కువగా పంపించుకున్న నటి సుజాత తొలిసారిగా తెలుగు పత్రికా రచయితలను కలుసుకుంది, ఈ నెల 12న మద్రాసులోని సవేరా హోటల్ లో. ప్రక్కన భర్త జయకర్ కూడావున్నారు. (శ్రీ జయకర్ ఈమధ్యనే మద్రాసులోని ప్రముఖ పచ్చళ్ళ ఉత్పత్తిసంస్థ 'అంబికా పికిల్స్' కొన్నారు. ఈసంస్థ 1923 లో స్థాపించబడిందట).

"తెలుగు సినిమా పరిశ్రమ, ప్రేక్షకులు ఎంతగానో నన్నాదరించారు. వారికి మీ ద్వా రా కృతజ్ఞతలు చెప్పుకోడానికి తెలుగుప్రేక్షకులకు, నా ర ల కూ మధ్య వారధిలాంటి మిమ్మల్ని (పాత్రికేయులను) కలుసుకొని శుభాకాంక్షలు చెప్పడానికి ఈ సమావేశం యేర్పాటు చేశా"నంది సుజాత, ఒక ప్రశ్నకి సమాధానంగా.

తరువాత కాసేపు ప్రశ్నలు-జవాబుల కార్యక్రమం సాగింది. ఆషామాషీగా. తెలుగుసినిమాలలో త న పా త్ర కి తనే మాట్లాడాలని షరతులు పెడుతున్న సుజాత పత్రికలవారితో ఒక్కముక్కకూడా తెలుగులో మాట్లాడలేదు. చివరలో "మీరంతా భోంచేసి వెళ్ళండి" అని ద. అర్జునరావు గారనువదించిన ఒకేఒక వాక్యంతప్ప.

ఎన్. టి. రామారావు, నాగేశ్వరరావు, శోభన్‌బాబు, కృష్ణలతోతప్ప మిగిలిన హీరోలతో నటించనని మీరన్నట్లు ఒక వదంతి వినిపిస్తోంది నిజమా అని ఒక పాత్రికేయుడు ప్రశ్నిస్తే "వదంతులు నమ్మొద్దు, వినవద్దు" అందిసుజాత.

"మీరు గ్లామర్ పాత్రలు వేయరా?" అనే ప్రశ్నకి గ్లామర్ పాత్రలా, ఛీఛీ (చీచీకాదు) అని సిగ్గుపడింది సుజాత. సిచ్యుయేషన్లలో సహజంగా యిమిడే ప్రేమ సన్నివేశాలలోతప్ప వానపాటలు, కుమ్ముపాటలు నాకు పనికిరావని ధ్వనించింది. సుజాత యిప్పుడు సుమారు పనిమిది తెలుగు చిత్రాలలో నటిస్తోంది. తమిళంలోకంటే ఆమెకు తెలుగులోనే ఎక్కువ చిత్రాలున్నాయి. విష్ హర్ ఎ ప్రాస్పరస్ కెరీర్!

## మరొక మహిళా దర్శకురాలు

భానుమతి, సావిత్రి, విజయ నిర్మల తరువాత మళ్ళీ ఒక మహిళా దర్శకురాలు తెలుగుసినీరంగంలోకాలుమోపుతోంది. డాక్టర్ శ్రీమతి, ఉమాదేవి పిక్చర్స్ ('పల్లెంపిల్ల' నిర్మాతలు) రాజాజీ కొత్తవారితో ఆగష్టునుంచి ప్రారంభించనున్న 'ఒకవూరి భారతం' చిత్రానికి దర్శకురాలిగా రంగప్రవేశం చేస్తున్నారు. రంగులలో నిర్మించబడనున్న ఈచిత్రానికి కథకుడు మధురాంతక్, సంగీత దర్శకుడు చక్రవర్తి.

## కొత్త పంపిణీసంస్థ

విజయవంతమైన వాస్తవికవాద చిత్రం 'మాభూమి' నిర్మించిన చైతన్య చిత్ర ఇంటర్నేషనల్ అంతర్జాతీయంగా ప్రశంసలుపొందిన దేశవిదేశీ చిత్రాలను ఆంధ్రప్రదేశ్‌లో ప్రదర్శించేలక్ష్యంతో ఒక పంపిణీసంస్థను ప్రారంభించనున్నట్టు, నిర్మాతలలో ఒకరైన బి. రవీంద్రనాథ్ యిటీవల చెప్పారు. రాష్ట్రేతర చలన చిత్రోత్సవంలో ఇండియా ఎంట్రీగా పాల్గొన్న 'మాభూమి'కి విశేషమైన ప్రశంసలు లభించాయని ఆయనన్నారు. ఈ పంపిణీసంస్థ ఆలోచనే నిజరూపు దాల్చితే ఇటువంటిదిరహో పంపిణీసంస్థ దేశంలో బహుశా యిదేమొదటిదికావచ్చు.

## 'శంకరాభరణం' వారికి కళాసాగర్ సన్మానం

'శంకరాభరణం'యూనిట్ కి సన్మానం, ఇది చాలా పాతబడిపోయినవార్త. ఆ సినిమా యెన్నిరోజులాడిందో (యింకా ఆడుతూంది) అన్ని సత్కారాలు జరిగాయి విశ్వనాథ్‌కీ, నిర్మాతలు గోపాలరావుకీ, శ్రీరాములకీ! కళాసాగర్ అనే మద్రాసు తెలుగువారి సాంస్కృతికసంస్థ ఈనెల 8న మద్రాసు మ్యూజికల్ అకాడమీ హాలులో భారీయెత్తున ఏర్పాటుచేసిన రాజా సన్మానం నిజంగానే భారీగావుంది. మూడు గంటలపాటు సాగిన అభినందనోపన్యాసాలు (దర్శకుడినిగురించే అధికభాగం) ఒకదశలో శ్రోతలకు విసుగుపుట్టించాయి. ఫలితంగా నిర్మల, కాకరాల, వంకాయల వంటివారు కష్టపడి తయారుచేసిన నాటిక 'పెద్దమనుషులు' చూడడానికి కొద్దిమందే మిగిలారు! నిజంగానే 'శంకరాభరణం' చాలామంచి చిత్రం. ఈవిషయాన్ని ప్రశంసలతో పత్రికలూ, హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రేక్షకులూ నిరూపించడం ఎన్నడో జరిగింది. ఆవిషయం చెప్పడానికి ఇంత వ్యయంతో, యింతకాలాన్ని వెచ్చించి యింత ఆడంబరంగా ప్రదర్శించవలసిన అవసరంలేదేమో! కళాసాగర్ శాస్త్రిగారూ, మదన్‌గారూ ఆలోచించాలి.

విశ్వనాథ్‌కి పీతాంబరం ప్రసాదించారు. సోమయాజులుగారిని రమణయ్య రాజాగారు బంగారుగొలుసుతో సత్కరించారు అంతా బాగానేవుందికానీ సోమయాజులుగారికి యేమాత్రమూ తీసిపోని నటనని (అతి తక్కువమాటలతో) ప్రదర్శించిన మంజుభార్గవి వెనుకవరుసలో కూర్చోవల్సివచ్చింది. ఆమెనుగురించి రెండు మంచిముక్కలైనా చెప్పేసహృదయతే [illegible] అర్థంకాలేదు.


నెల్లూరు జిల్లా షరీఫ్‌లో ఇటీవల నిఫ్కా- అధ్యక్షుడు ఎస్. సుబ్బారావును సన్మానిస్తున్న నటుడు కె. వి. చలం.

సినిమా ** పాదుషా **

## 'రెడ్‌రోజ్' సవరణ

'రెడ్‌రోజ్' గురించి యితఃపూర్వం జమీన్‌రైతులో రాసినవిషయమై చిన్న సవరణ అవసరమవుతూంది. ఆ గొడవంతా జరిగింది ఆ చిత్రం సెన్సారుకావ

—కొరవ 11 వ పేజీలో







